౯౨౧౩

గోలకొండపత్రిక

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడు ఆంధ్రవార పత్రిక

సంపుటము ౧౮ .... హైదరాబాదు దక్కన్ .... తారణ సం. ఆశ్వీజ శు. ౧ [౧౮-౯-౧౯౪౪] సోమవారము ... సంచిక ౭౨

జర్మన్ సరిహద్దును అమెరికనులు అనేకచోట్ల దాటినారు

రష్యన్లు మరికొన్ని పట్టణాలను వశపరచుకున్నారు

బర్మారంగం

ఈరంగంలో చెప్పదగిన మార్పులేమీ జరుగ లేదు. ఉత్తరబర్మాలో గస్తీచర్యలు యధావిధంగా జరుగుతూనున్నవి. రంగూన్ మీద మిత్రవిమాన దాడి జరిగింది. ఒకజపాను విమానం కూల్చి వేయ బడ్డది టిడ్డిం తో వలో మణిపూరు సరిహద్దు చే రువ వున్న జపానీయుల స్థలాన్నిగురవ మిత్రసైన్యాలు వశపరచుకొన్నవి.

బర్మారోడ్డుకు పడమటి దిశనుంచి మైళ్ళ దూరం లోనున్న సాల్వీన్ నది ప్రాంతంలో టెంగ్యంగ్ మహానగరం. మన్నిట్టె జపానీ లుపూర్తిగా ఆక్రమి చుకున్నారు.

రష్యారంగం

మార్షల్ స్టాలిన్ తన సైనిక ప్రకటనలో ఇట్లు వివరించినాడు:—

వార్సాకు ఉత్తరానవున్న ప్రాగాను రష్యన్లు వశపరచుకున్నారు. అందుకే పోలండు మొదటి సైన్యం రష్యన్ బలాలతో కలిసియుద్ధం చేస్తూ వున్నది.

తూర్పు ప్రష్యాకావలి సరిహద్దు సుమారు ౬౦ మైళ్ళదూరంలో వున్న బియాలిస్టోకు రష్యన్ సైనికాలు వచ్చినవి.

చెకోస్లోవేకియాలో దేశభక్తులు విప్లవం లేవ దీసి జర్మన్ల పై సమరాన్ని ప్రారంభించినారు. ఈదేశ సరిహద్దుల్లో రష్యాసైన్యాలు తమతమ స్థావరాలను ఒకవైపు బలపరచుకొంటూ దేశ భక్తులతో కలసి భాగాలను ఏకోపించ పోనుకుంటు న్నవి.

పైనవివరించిన యుద్ధచర్యలతో బాటు బుడా పెస్టుమీద బాంబులవర్షం రష్యన్లు సాగిస్తూనే వున్నారు.

జర్మన్ రంగం

జర్మన్ సైన్యాలకు తమ సీగ్‌ఫ్రీడ్ లైనుమీద తమకే దృఢవిశ్వాసం లేకుండ పోతున్నది. ఉత్తర్వు లేని రక్షించటానికి నియుక్తమైయున్న జర్మన్ దళాలు కొందరు ముఖ్యమైన ఇతర రంగాలో పాల్గొనుటకు నిర్ణయించుకోవటంలో మున్నురైలు గారు

అమెరికను సైన్యాలు నిన్నటి తరవారము సరకే నానాగుర దేశాల్లో సీగ్‌ఫ్రీడ్ శ్రేణిని భేదించి చొచ్చుకొనిపోయినవి.

ఫ్రెంచి ఆచె పట్టణానికి అమెరికనులు ఒక్క మైలుదూరంలో వున్నారు. జర్మనులు తమనగరాన్ని రక్షించుకోటానికి శక్తివంచనలేకుండా ప్రయ త్నిస్తున్నారు, జర్మనుల ప్రతిఘటన నానాటికీ తీవ్ర మవుతూవున్నది. ఈ ప్రతిఘటనతో అమెరికనుల అగ్నిశరంగురాడా ఘోరతర మవుతూవున్నవి. ఫ్రాన్సు దక్షిణప్రాంతంలో నున్న చిన్నచిన్న పట్ట ణాలను కొన్నింటిని అమెరికనులు వశపరచుకు న్నారు రోగ్జెన్ అనే నగరాన్ని జర్మనులు ఇది వరకే కోల్పోయినారు. దాన్ని తిరిగి సాధించా అని అమెరికనుల్తో పోరు సాగించినారు కా నీ సీగ్‌ఫ్రీడ్ శ్రేణికి రక్షణయోజనకు సిద్ధిలో నున్న జర్మనులు కోల్పోయిన రోగ్జెన్ నగరా న్ని తిరిగి సాధించడం సాధ్యమా? ప్రయత్నా లన్నీ నిష్ఫలమైనవి.

ఉత్తరాన సుమారు ౩౦ మైళ్ళదూరంలోఅమె రికన్ సైన్యాలు జర్మనీలోనికి చొచ్చుకొనిపోతూ వున్నవి ఇదివరకు ఏడెనిమిదిమైళ్ళ దూరము భూభా గము వశపరచుకున్నట్లు వార్తలు వచ్చినవి. జర్మ ను ప్రతిఘటిస్తూనే వున్నారు. కాని అమెరికన్ పురోగమనం కుంటుపడినట్లు లేదు.

దేవుడే రక్షించాలె మిత్రబలాలమాట నీటిమూట

వార్సానగరంలో నున్న స్వదేశ సైన్యాలు ప్రజలు ఆకలికి మాడి ప్రాణములను విడిచినారు ఇందుకు కారణం మిత్రవిమానాలను ఉపయోగిం చటానికి నిరాకరించటమే ఈనిరాకరణవల్ల అనే కులు అప్పులను వీడినారని శ్రీమతి ... (ఇంగ్లీషు) ... ఎడిటరు మహాత్మునికి నివేదించగా తక్షణమే సందేశాన్ని ప్రాసియిచ్చి నాడు

"వార్సాకన్న పోలాండుకు దుఃఖంకలిగిం చినది ఆయాతే ఈపోలాండు దుఃఖంతో మొత్తం ప్రపంచం కన్నీరు పోల్చుచు మానవసహాయం మీద ఆధారపడి యుండకూడదు ఆశక్తిపంక గొప్పదైనాసరే ఆశ్రయించవలసినది ఒక్కభగ వంతునిమీదనే సహాయం చేస్తానని ఎంత నచ్చ చెప్పినా మిత్రబలాలు యూరోపులోని చిన్న జాతికి గూడ నిజమైన సహాయం చేయవు

ప్రజాపతు విద్యామహాసభ ఆగిపోయింది

౧౪ అక్టో ౧౯౪౪ నాడు ప్రజాపతు విద్యామహాసభ జరు గవలసి యుండెను. కాని ప్రభు త్వమువారి ఆజ్ఞ లభించనందున సభ ఆపివేయబడినది ఇక ముందు సభ ఎన్నడు సమా వేశమగునో పత్రికాముఖమున ప్రకటింప బడునని యీ మహా సభ ఆహ్వాన సంఘ కార్యదర్శి గారు తెలుపుచున్నారు.

సర్ సి. వి. రామన్ గారికి వెయినూట పదహార్లు

ఆంధ్రా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ సర్ సి. ఆర్. రెడ్డిగారు ఏర్పరచిన జాతీయ రీడర్ బహుమతి సర్ సి.వి. రామన్ గారికి ఒసగబడుతుంది

సర్ సి. ఆర్. రెడ్డిగారు కొన్ని సంవత్సరాలుగా వారిజీతంలో నగదుని ప్రత్యేకించి ఇలాగ బహు మతులు ఇవ్వడానికై ఒకనిధిని ఏర్పరిచారు ప్రతి సంవత్సరం రు ౧,౧౧౬ బహుమతి ఇస్తారు,

విజ్ఞానాభివృద్ధికి మహత్తర కృషిచేసి జాతీయ అంతర్జాతీయ ఖ్యాతిగాంచినవారికి భారత ప్రముఖులకి ఈ బహుమతిని ఇస్తారు,

ఇలాగ బహుమతులు ఇచ్చేపద్ధతి ఇండియా లో ఈసారే ప్రప్రథమంగా ప్రారంభింపబడినది వివిధ వైజ్ఞానిక సంస్థల ప్రతినిధులతో ప్రముఖు లతోను ఏర్పడిన ఒకసంఘం ప్రతి కేటాయి విశ్వవ్యా ప్తంగా ... బహుమతి నిర్ణయం విషయ ములో ... ఆంధ్రాయూనివర్సిటీ ఛా న్సలరు వుంటారు,

పదార్థవిజ్ఞానశాస్త్రంలో అభివృద్ధులను గు రించివారు రెండు ఉపన్యాసాలు ఇస్తారు-

సోవియట్ జర్మనీకి ఫిన్లాండుకు మధ్య యుద్ధ ము ప్రారంభం కావచ్చునని ఊహింపబడుచున్నది ఉత్తరఫిన్లాండులో ఇంకా జర్మన్ సైన్యాలు నిలిచి వుండడమే ఈయూహకు ఆధారం,

మళ్లీఈరానీలు

జనగామ ౭-౧౦-౧౯౪౪

నేటికిమూడుదినముల క్రింద ఈరానీ వాండ్లు పదమూడుడేరాలతో సహావచ్చి స్టేషన్ వెనుకబాజు మొకాంచేసినారు టికట్లు తీసుకొనునపుడు బస్సులు ఎక్కు దిగునప్పుడు జేబులలోనివి దొంగలించు టము. నిన్నటిరోజున ఒక పల్లెటూరి మనిషిదగ్గర నలుబైరూప్యములు దొంగ లించివుండిరి. వారు పోలీసువారలకు చెప్పుకొనగా తిరిగిముప్పదిరూపాయిలు వారికి యిప్పించిరి. తతిమ్మా ౧౦ రూపా యల వివరము తెలియలేదు- వీండ్లు [ఈరానీలు] కండ్లఅద్దములున్నూ ఉంగర ములరాళ్లు కమ్మలరాళ్లు, కత్తులు కత్తె రలు మున్నగునవి బాజార్లలో దుకాణ ములుపెట్టి అమ్ముతూ జనముచూచుటకు గుంపులుగారాగా వెనుకనుండి జేబులు స దరటము. దొంగలించటము ఈరోజు ౪,౫ గడియారములుకూడ అయ్యర్ రామమూర్తిగారి హోటలులో అమ్మ కము జరిగినది. కొనినవారి వివరములు-

౧౧౨ రూ.లది పట్వారి పుల్లయ్యగారు
౫౦ ,, ఆకుల చంద్రయ్యగారు
౧౬ ,, పుల్లూరి బుచ్చయ్యగారు
౧౬ ,, సీను మాంజయ్యగారు

పైవారలు అగ్గువఅగ్గువఅంటూవిరుగబ డుతూకొన్నారు- ఇంకనువీరిదగ్గర రెండు మూడు గడియారములున్నవి. ఒకటి బంగారు గొల్సు(గడియారపుది)వున్నది సదరు కొన్నవారలుచూచినారు, కాని యింకా ధర కాలేదు. జనము గుంపులు గుంపులుగా మూగుచున్నారు తహసీల్ కచ్చేరీలోకూడ పైరాళ్లు వ అద్దముల దుకాణములసందూకాలు తెరచి అమ్ము చున్నారు నలుగురుఅయిదుగురు కలసి సైకళ్ళతోవెళ్లి త్రోవలోవచ్చువారలను బె దరించిరూపాయిలు పైసలు దొంగలిం చటము జరుగుచున్నది పోలీసువారలు ఏమి యింతెజాం చేసినట్టు అగుపడదు.

ఇక్కడ అమెరికను కాటనుజున్నా టుగూడ జరుగుచున్నదనిలోగడ రెండు మూడుసారులు పేపరులో వ్రాయించి యుండిరి. కాని పైజువ్వా యింతవరకు బందుకాక వృద్ధిలోనేయున్నది చాల నష్టపడుచున్నారు.

౫-౧౦-౪౪ రోజున యిప్పగూడెం (జనగామతాలూకా)లో మంచివర్షము పడినది, గ్రామమునకు పడమటి బాజా రుకు దక్షిణమువైపు గ్రామ దేశముఖు గారిపేర ఒక కుంట-వున్నది దానికి ఎండకాలములో భవురినరమ్మతుజేసి ప్పా పినుండి మంజూరు తెప్పించిలోగడకన్న ౧౪,౧౫అంగుళములఎత్తు కొడగ కట్టిం చినందున మొన్నటి వర్షమునకు నిండి ౪,౫౦ యిండ్లకు నీరు వచ్చినందున ఒకటిరెండు గుడిసెలు కూలినవి, జిల్లా నాజంగారు సదరు సిల్‌సిలాలో జను

కొమరగిరి నారాయణరావుగారి విరమణము

(స్వ.వి.)

ఖమ్మం ౧౨ ఆబాను

ఇంతవరకు జాతీయపక్షసభ్యులుగా నుండిన శ్రీకొమరగిరి నారాయణరావు గారు,ఆంధ్ర మహాసభలో పనిచేయు టకుఆతురత కలిగినందున జాతీయపక్ష సభ్యత్వాన్ని వదలు కొంటున్నానని కేంద్రసమితికి రాజీనామా పత్రము పరిపిసి తెలియచున్నది.

యుద్ధవిరామసంధి

మిత్రరాజ్యాలు రుమేనియాతో యుద్ధవిరామ సంధి చేసికొన్నదనిమా స్కో రేడియో వార్త తెలుపుచున్నది.

౧౦నుండి ౧౨సెప్టెంబరువరకు రుమే నియన్ ప్రతినిధులతో బ్రిటిష్ అమెరి కన్ రష్యను ప్రతినిధుల సంప్రదింపులు జరిగినపిదప ౧౨వ తేదినాడు సంధి పత్రాలపై సంతకాలు చేయబడినవి.

ఫిన్నిష్ జర్మన్ యుద్ధం

ఫిలిప్సును గూర్చి ప్రశ్న

లండన్ సెప్టెంబరు—

ప్రెసిడెంటు రూజ్వెల్టుకు ఫిలిప్సు ఇండియా గురించి పంపించాడంటున్న ప్రకటనగురించి యా వద్దేశాలు చెప్పవలసిందిప్రముఖ కన్సర్వేటివు సభ్యుడైన సర్ జాను ర్డెన్ మిక్షనసార్ల మెంటు సమావేశమైనప్పుడు అమెరిని అడగు తాడు,

"ఈవిషయం మాకు స్పష్టంగా తెలిపోవాలిని పార్లమెంటు వర్గాల అభిప్రాయం" అని రాయు టర్ విలేఖరి తెలుపుతున్నారు.

గామకు నేడు వచ్చియున్నందున రై తులు మొరపెట్టుకొనగా శ్రీదొరవారు అక్కడనే [కమేటిలో]వున్నందున పిలిచి వీండ్లయిండ్లకు జాగ యిప్పించగలరు. ఇండ్లకట్టెలు వ కమ్మలు ఇవ్వగలరు. అనిచెప్పి రైతులను పొమ్మనిరి. తిరిగి పాపమురైతులు చేయునదిలేక జగడము తెల్పుగురువా అనగా? దుడ్డె బర్రె నాడె అన్నటుల పైతీర్మానము జరిగి నది. అనుకోంటు పై గ్రామమునకుచేరు కొనిరి, సదరునాజంగారు గ్రామాదుల నుండి సాహుకారులను దేశముఖులను పిలిపించి మీగ్రామములో వర్షములు వ పెన్నవీటిమున్నవిఅని అడిగి ఇప్పటి నుండి ప్రగ్రామముగల్లా ఆగ్రామములోనే వసూలుచేసి వుంచగలము అంటూసభ ముగించిరి.

ఇట్లు
కే. జగన్నాథ్ రెడ్డి ఆ. జా. వడుము
తాలూకా జనగామ

గోలకొండపత్రిక

తారణ సంవత్సర ఆశ్వీజ శు॥ ౧ సోమవారము

బ్రిటన్ యుద్ధము

౧౫ సెప్టెంబరు ౧౯౪౪ తేదీ బ్రిటన్ యుద్ధపు జ్ఞాపక దినముగా ఏర్పాటు చేయబడి భారతదేశమునందన్ని ప్రదేశములలోను దీని విజయోత్సవము జరుపబడుచున్నది. మన హైదరాబాదు వాసులుకూడ నిన్నటి దినమీయుత్సవము మహోత్సాహపూరితముగా జరిపి యీయుద్ధములో శౌర్య సాహసములతో పోరాడి ఈవిజయమును సాధించిన యోధుల కందరికిని కృతజ్ఞతను ప్రకటించిరి.

అనేక మహాభీకర యుద్ధము లిదివరకు జరుగలేదా! విజయములు పొందలేదా! అయినప్పుడు యీ యుద్ధమున కింత ప్రాముఖ్యత ఏమియని సంశయము కలుగనచ్చును. ఇదివరలో ఎన్నియుద్ధములు జరిగిన అవి భూమిపైనను సముద్రముపైననూ మాత్రమే జరిగినవి. గత మహాసంగ్రామములోగూడ వైమానిక సహాయము అప్రధానముగానే యుండెను. కాని యిప్పుడు జర్మనీ బ్రిటను ల మధ్య జరిగిన యుద్ధములో విమానపోరాటమే ప్రముఖస్థానంవహించినది. వేలకొలది విమానములు యుద్ధములో పాల్గొని యీరెండు రాజ్యముల బలాబలములను నిరూపించినవి. ఈ యుద్ధము ౮ అగస్టునుండి ౩౧ అక్టోబరు ౧౯౪౦ వరకు అనగా సుమారు మూడు మాసములు జరిగినది.

బ్రిటనుపై యుద్ధానికి జర్మనీయే మొదట కాలుదువ్వినది. ఒక్క బ్రిటను సామ్రాజ్యము అణగగొట్టినట్లయితే యుద్ధ సమాప్తి అవుతుందని వారనుకొన్నారు. వారు యీదాడికొరకై ప్రయత్నము ౧౯౪౦ జూన్ నెలనుండి మొదలుపెట్టి అగస్టు ౮వ తేదివరకుపూర్తి చేసుకొని బ్రహ్మాండముగావచ్చి కోస్తా పట్టణాలపైనా, నౌకాశ్రయాలపైనా బాంబుల వర్షములు కురిపించినారు. పిమ్మట ఒకటి తరువాత నొకటిగా అనేక విమానముల జట్లు బ్రిటనుపైకివచ్చి విమానాశ్రయాలపైనా, సాధారణ ప్రజలపైనాగూడా బాంబులు వేసి భీభత్సము చేయవలెనని భగీరథ ప్రయత్నాలు చేసినారు. కొన్ని దినములు లండనగరాన్ని నాశనము చేస్తేచాలు యుద్ధములో విజయం లభిస్తుందన్న అభిప్రాయముతో లండన్ నగరముపైననే కేంద్రీకరించితమశక్తి నంతటినీ ప్రయోగించినారు. కాని ఎన్ని గంతులు వేసినా, తత్ఫలితంగా బ్రిటన్ నందలి సైనికస్థానాలకుగాని, యుద్ధ కార్యాలకుగాని చెప్పుకోదగినంత నష్టమేమీ జరుగలేదు. సాధారణ ప్రజలలో మాత్రము సుమారు ౧౫ వేలమంది మరణించిరి. ౨౦ వేలమందికి గాయములు తగిలినవి. కొన్నియిండ్లు కూలిపోయినవి. యీతాత్కాలిక బహద్దరీకి బదులు జర్మనులు చాలాయెక్కువ విలువయివ్వవలసి వచ్చినది పత్తాలేకుండా పోయినవిగాక శత్రువిమానములు ౨౩౭౫ నష్టమైనవి. బ్రిటన్ మాత్రమేమీ చలించలేదు. ౩౧ అక్టోబరు ౧౯౪౦ నాటికి శత్రువులశక్తి తైలములేని దీపములాగా ఆరిపోయింది.

ఈ యుద్ధానికి తలపడేముందు జర్మనులు ప్రపంచాధిపత్యాన్ని వహించి చిన్నచిన్న బలహీన [illegible] [illegible] చేసుకోనవలయునన్న ఆశయముతో బయలుదేరిరి. కాని వారి ఆశయము ఫలించినట్లయితే ప్రపంచమంతా [illegible] చెప్పవీలులేదు ఈ బ్రిటన్ యుద్ధమే శత్రుఆశయములను భగ్నమొనర్చి వారిని నిస్సాహసులనుగా చేసివేసినది. తత్ఫలితముగా నేడు ప్రపంచ వాసులకెల్లరకును రూజ్వెల్టు గారు చెప్పిన చతుర్విధ స్వాతంత్ర్యము ననుభవించుటకు మార్గమేర్పడుచున్నది ఇట్టి యుద్ధములో మహాధైర్య సాహసములతో పోరాడి శత్రువుల నెట్టుపెట్టిన యోధులును, మిక్కిలి ఓర్పుతో శత్రు బాధలను భరించిన బ్రిటన్ స్త్రీ పురుషులును ఎంతయు అభినందనీయులుగాదా!

బ్రిటన్ యుద్ధము పూర్తిఅయి నాల్గు సంవత్సరాలైనది. కాని దానివల్ల ఏమి ఐక్యముచేయుండా బాంబులు వేయుటవల్ల పట్టి గందరగోళముతప్ప యుద్ధ కార్యములకేమీ ఆటంకము కదనే ఒక సత్యము మాత్రము వ్యక్తమైనది. కాని శత్రువు యిప్పుడుగూడా పూర్తిగా నిస్పృహజెంది, అదేధోరణిలో పిచ్చివానిచేతి రాయివలె రెక్కలబాంబులను ప్రయోగించుచున్నాడు వాటికెన్ని మనుపటికంటె ఎక్కువ ఫలితము [illegible] లేవు. పైగా, ఇదివరలో యూరపులో జర్మనీ ఆక్రమించిన ప్రదేశాలన్ని మిత్రమండలివారు వశపరచుకొనుచున్నారు. శత్రునాశనము త్వరలో కానున్నది. శాంతిస్థాపన అతిశీఘ్రముగా జరుగగలదని ప్రపంచ ప్రజలందరును రూఢిగా నమ్మవచ్చును.

ఖమ్మం [illegible]కమిటీ

(స్వ. వి.) ఖమ్మం సెప్టంబరు ౮

[illegible] శ్రీయుత [illegible] గృహమున [illegible] సమావేశము జరిగెను.

[illegible]

[illegible] రెండవ పెండ్లి

[illegible] ... పెండ్లికి తప్పించు॥

ఆంధ్రుడుకు మనవి.

నాగార్జున కొండశిల్పాలను ప్రభుత్వం ఎక్కడికో తీసుకొని పోనున్నవి.

—వావిలాల గోపాలకృష్ణయ్యగారు (ప్రాచీనాంధ్ర శిల్పకళ) [illegible], నాగార్జునకొండ, అమరావతి బౌద్ధస్తూపములలోని శిల్పములను ప్రత్యేకంగాతీసి మ్యూజియంగా ఉంచిన [illegible] ఆంధ్రుల [illegible] ఆలోచన చేయుచున్నాను.

ఇంతవరకు జగ్గయ్యపేట అమరావతిస్తూపాల [illegible] శిల్పాలు [illegible] నాగార్జునకొండ శిల్పాలు అచటనే ఉంచారు [illegible] ఏర్పడింది.

[illegible]

కావలెను

ఒక పెద్దసబ్బు కార్ఖానాకు ఫుల్ బాయిల్డు లేక సెమిబాయిల్డు రకముల మిషనరీ [illegible], సబ్బు ఉడికించు టాంకులు సబ్బు [illegible] అవసరముగున్నవి [illegible] తెలుపు [illegible] చూపదలచినచో [illegible] పత్రము [illegible].

బాక్సు నెం. 22[illegible]
గోలకొండ పత్రిక

Khan andSons హైదరాబాదు దక్కను

విజ్ఞానవర్ధని

■ రత్నాలు

ప్రాచీనములోని జగద్విఖ్యాతమగు మణులన్నీ హిందూస్థానములోనివే అని పాశ్చాత్యులే అన్నారు. [illegible] గోలకొండ రాజ్యము [illegible] తెచ్చుకొనుచు [illegible]. గోలకొండ రాజ్యములోని ఒక రత్నము [illegible] క్యారట్లది [illegible] "మొగల్ [illegible]" [illegible].

■ అర్లాఫ్ రత్నం

ఒక హిందూ దేవాలయములోని ఒక విగ్రహానికి [illegible] అర్లాఫ్ అను రష్యా రాజు ౯౦౦౦౦ పౌనులకిమ్మను. దాని తూకం ౧౯౫ క్యారట్లు

■ కోహినూర్

ఈ పేరుతో ప్రసిద్ధికెక్కిన రత్నము గోలకొండ రాజ్యములోనిదే [illegible] నాదిర్షా [illegible] ఈస్టిండియా కంపెనీ [illegible] అప్పుడది [illegible] క్యారట్లు. ఇప్పుడది ౧౦౬ క్యారట్లు. అది ఇంగ్లీషురాజుల కిరీటము [illegible].

■ పిట్ రత్నం

ఇదికూడా ఇండియాలోనిదే. ౪౧౦ క్యారట్లు [illegible] ౨౦౪౦౦ పౌనులకు కొనెను. [illegible] ౮౦,౦౦౦ పౌనులకు [illegible].

■ అక్బర్షా

ఈ రత్నం ౧౧౬ క్యారట్లు. ఇప్పుడు ౭౨ క్యారట్లు. [illegible] ౩౫౦౦౦ పౌనులకు కొన్నాడు

■ నిజాంరత్నం

ఇది యిప్పుడు మ. ఘ. వ. నిజాంవద్దనున్నది. మొదట ౪౪౦ క్యారట్లు [illegible]

■ ఎక్సెల్సియర్

[illegible] దక్షిణాఫ్రికా [illegible] క్యారట్లు ప్రపంచములో పెద్దరత్నమని ప్రసిద్ధి.

■ కల్లినన్ రత్నం

ఇది రెండవ గొప్పరత్నం, ఇది ట్రాన్స్వాల్ లో దొరికినది. [illegible] క్యారట్లు [illegible] మారినవి.

సినిమాహాలులో అల్లరి.

యిద్దరు ముగ్గురికి తీవ్రమైన పోలీసు దెబ్బలు

జగిత్యాల ౧-౧౦-౪౩

ఈగ్రామములో సుమారు ఒక సంవత్సరము నుండి [illegible] టూరింగుటాకీసు [illegible] సినిమా [illegible]

[illegible]

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవ సంఘము

శ్రీకృష్ణ జయంతిసభలు

౧౫-౯-౪౪

నిజాంరాష్ట్ర శ్రీవైష్ణవ సంఘపక్షమున [illegible] శ్రీకృష్ణ [illegible]

[illegible]

ఆంధ్ర జాతీయపత్రము

విజ్ఞప్తి

భారత జాతీయ జీవితములో మహాత్మునిప్రత్యక్ష నాయకత్వమున నిర్మాణకార్యక్రమమైన పనులకు ప్రముఖస్థానము కలిగినది. నిర్మాణ యుత్సైన పనులు లేని సంస్థలు ఎన్ని దివ్యాశయములు పెట్టుకొన్నను పురిటిలోనే గిట్టుటయో లేక అస్వాతంత్ర్యములో కాలక్షేపము చేయుటయో జరుగుచున్నది. నిర్మాణకార్యక్రమైన పనులలో ఇద్దరు రాట్నము అగ్రస్థానము వహించిన సంగతి స్పష్టము.

ఆంధ్రజాతీయపత్రము నిర్మాణకార్యక్రమమునకై ఇచ్చు ప్రాముఖ్యతయు, పత్రసభ్యులను తెలిసిన యువజనులకు ఈ స్వల్పకాలములో దేశీయులు తెలుపుకొనుటకు సంతోషము వ్యక్తపరచక తప్పదు.

జాతీయపత్ర సభ్యుల సేవారంగములు పట్టణాలకు బదులు పల్లెటూళ్లుగా మారుచుండుట శుభావహము. గ్రామసేవా సంఘములు పత్ర సభ్యుల ప్రణాళికలో కలిగించుచున్న నైతిక్యము నైతిక పునాదులపైన ఆధారపడియుండును. మన గ్రామసేవా సంఘములే సాంఘిక, ఆర్థిక, రాజకీయ, విద్యా వైజ్ఞానిక ఉద్యమాలకు పట్టుకొమ్మలై విలసిల్లుటకు అవకాశములున్నవి.

జాతీయపత్రసభ్యులు చరఖాసంఘము చేప్రమాణికమైన ఖాదీని సదా ధరించవలెనని యున్న తత్ నియమమును అందరు యెరిగిన విషయమే కాని ఇది చాలదు. జాతీయపత్రమునకు నిర్మాణకర కార్యక్రమమునకై మంచి సాధకమైన సమయమునిచ్చియేయి, రాట్నము, ఖాదీ, జాతీయజీవితమునందు ఆగ్రస్థానమును పట్టియే ప్రతిసభ్యుడు ప్రతిరోజు ఒక నిర్ణీతకాలములో రాట్నముపై నూలు వడకవలయును. సభ్యులు రాట్నముపై నూలుతీయవలెనను నియమము పత్రము యొక్క ప్రయత్నము నిజము మనమదీనిని స్వేచ్ఛతో స్వీకరించుటాము. మనపత్రమునుండి జరుగుచున్న మహోద్యమానికి సర్వశక్తులను వినియోగించుటకు పూనుకొనవలెను. సభ్యులంతా ఈ విషయమును గమనించి రాబోవు సమావేశములలో, పత్రము యొక్క విషయమున నిర్ణయములను విన్నవించుచున్నాను. మన పత్ర ఆశయము ఫలించుటకు సమస్త జాతీయ జీవితములో అగ్రస్థానము వచ్చుటకు రాట్నముపై నూలువడకు అలవాటు గీటురాయి కాగలదు. సభ్యులందరు దీనిని ఉపయోగించుకొనవలెనని కోరుచున్నాను.

ఇట్లు
మం. రామచంద్రరావు

క్యూబెక్ సమావేశం

ఇంగ్లాండు మిత్రరాజులు క్యూబెక్‌లో సమావేశమగుచున్నారు. ఇది రెండవ యుద్ధకాలములోని చర్చిల్ ఈ దఫా సమావేశమునకు వచ్చుచున్నారు. అమెరికా క్యూబెక్ చేరుచున్నారు. కెనడా ప్రధానమంత్రి మెకంజీ కింగ్ కూడ క్యూబెక్ చేరుచున్నారు. అధ్యక్షుడు రూజ్‌వెల్టు జెనో ప్రోగ్రాం రానున్నారు. ఈ సమావేశంలో పాల్గొనవచ్చును.

మొదటి క్యూబెక్ సమావేశంలో జర్మనీ మీద ఏటువంటి దెబ్బతీయవలెనని ఆలోచించబడెను. ఆయితే ఇప్పుడు జపాను మీద ఆలోచనలు జరుగునని మార్గమున్నది.

విజ్ఞప్తి

నవ ఆంధ్రదేశ గ్రంథాలయ మహాసభ సందర్భమున నాయకులు పుస్తకముల ప్రదర్శనము జరుపబడుచున్నది. పుస్తకములు పంపువారు ప్రార్థన.

ఇట్లు
కోడాటి నారాయణరావు
ఖమ్మంమెట్టు

గా॥ గులాం మొహమ్మద్ మంత్రి గారు కటారు శాఖ్యానికి వెళ్ళినారు. రెండుసెలవు తర్వాత తిరిగి వస్తారట.

యుద్ధభయం పోయినందువలన ఇక పి. ఆర్ పి కట్టడాలు వ్యయమంతా వదలుచున్నట్లు తెలియుచున్నది.

రఘునాథ్ మల్

బ్యాంకరు

ఆబిడ్‌రోడు హైదరాబాదు- దక్కను

అన్ని రకముల బ్యాంకు వ్యవహారములు నిర్వహించుటకు సిద్ధముగా నున్నాము.

శోకసభ

శ్రీ సీతారాం... సంస్కృత పాఠశాల వారు శ్రీమహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రి గారి నిర్యాణమునకై శోకవిచారమును తెలుపుటకు ...నాడు శ్రీకృష్ణదేవ రాయాంధ్ర గ్రంథాలయములో శ్రీమాన్ ... గారి అధ్యక్షతలో శోకసభ చేసిరి. అధ్యక్షులు శాస్త్రులవారి గురుప్రసాదమును పొంది చాలా ఆశ్చర్యపడితినని యుక్తసందేహమన్ని యుదాహరణ నిష్పత్తి యయ్యెనని తెలిపిరి. శ్రీసన్నిధానం సూర్యనారాయణ శాస్త్రి గారు శ్రీ చి. రంగాచారి గారు, శ్రీ ... సత్యనారాయణమూర్తి గారు, శ్రీ ఖండవల్లి నరసింహ శాస్త్రి గారు, శ్రీమల్లెల శ్రీరామమూర్తి గారు సుబ్బరాయ శాస్త్రి గారి పాండిత్యాన్ని గూర్చి చాలా కొనియాడిరి. దక్షిణదేశములో అంతటి వైయ్యాకరణి అంతటి వైయ్యాకరణులు మరల కలుగుట దుర్లభమని, ... ధర్మశాస్త్రాలు చదివి ... తెలిపిరి. ... సభ ముగించిరి.

భూకంపం

బొంబాయికి ... మైళ్ళ దూరంలో గత బుధవారం రాత్రి ... భూకంపం జరిగినట్లు బొంబాయిలోని ... లాధికారులు తెలుపుచున్నారు.

రాకపోకలు

ఆలిండియా మస్లింలీగ్ వారి ప్లానింగ్ కమిటీ అధ్యక్షులైన నవాబు అలీనవాజ్‌జంగ్ బహద్దరుగారు (వీరు మొన్నటి వరకు గొప్ప సర్కారు ఉద్యోగం చేసినారు ఇప్పుడు విశ్రాంతిని పొందినారు.) ఇటీవలే ఢిల్లీలో జరిగిన సమావేశమైన ప్లానింగ్ కమిటీ అధ్యక్షత వహించి ఆటనుండి తిరిగి హైదరాబాదు చేరుకున్నారు.

. . . . . .

శ్రీ రామానంద తీర్థవారు వార్థాకెళ్ళి ఒకనెలపాటు మహాత్ముని దర్శించి నగరము తిరిగి వచ్చిరి.

నా హైదరాబాదు అనుభవాలు

శ్రీ వి. ... గారు బొంబాయి ... సభ సభ్యుల ... సందర్భంలో ... హైదరాబాదు ... ఒక ... నగరములో పలు ఉపన్యాసాలిచ్చారు. "సమాజం" అభిప్రాయాలను ... సమావేశం ... సమాచారం తెలిపినారు.

. . . . . .

ఏ. ఆర్. పి. కార్యాలయం ... ఉద్యోగులు ... గాలిపెట్టడాలు

. . . . . .

సింహాసనం

శ్రీ ఆర్య వైశ్య గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము

(సొ.వి.) [illegible]

[illegible]

౧ శ్రీ డాక్టర్ మెంటిశెట్టి బసవరాజుగారు
౨ ,, నాగళ్ల వెంకటసత్యనారాయణ
౩ ,, మాకం కృష్ణమూర్తి
౪ ,, అర్వన శైశంకం
౫ ,, రాయపూడి లక్ష్మీనారాయణ
౬ ,, నల్లపాటి వెంకటాద్రిము నట్సయ్య

రైతులకు ధాన్యము ఇచ్చుటలేదు

(సొ. వి.) [illegible]

[illegible]

ముందునుయ్యి వెనుక గొయ్యి

[illegible]

A A

విలేఖకులు గమనించండి

ముఖ్యముగా ఆంధ్రమహాసభ వారైన సూర్యాపేట, కరీంనగరు, భువనగిరి మున్నగు ప్రాంతాలఆం.మ. సభ విలేఖకులు ధాన్యగ్రహణవార్తలు ఘాటుగా ఆరోపణలతో కూడినవిగా చాలా పెద్దవిగా పంపుతారు అవన్నీ ప్రకటించితే వారివార్తలకే సరిపోతుంది ప్రకటించ కుంటే వాగ్రహము కలుగవచ్చునన్న గ్రహించి విలేఖకులంతా సంగ్రహముగా ముఖ్యమైన వార్తనే పంపవలెను. ధాన్యగ్రహణ వార్తలన్నీ విలేఖకుల పేరులతో ప్రకటింతుము ఇది గమనించవలెను.

గో. వ. సం.

జనాభాకు తగినధాన్యం సప్లయిలేదు

(స్వ. వి.) [illegible]

[illegible]

ఖమ్మంమెట్టుజిల్లా-

ఆఫీసులు సింగరేణికాలరీస్‌కొనట.

ఖమ్మం ప్రజల తీవ్రఅసమ్మతి.

సెప్టంబరు-౧౦

(స్వ. వి)

ఈదినం సాయంత్రము ... ఖమ్మం పౌరులు శ్రీ ... వైశ్య వసతి భవనమున ... వకీలుగార్ల అధ్యక్షతన సభ జరుపబడినది ... ౩౦౦ మంది సభ్యులు ... శ్రీనివాసరావు వకీలు గారు ప్రారంభోపన్యాసమున యీసభయొక్క ఆవశ్యకతను తెల్లచేస్తూ ఖమ్మం జిల్లాకు మార ... సింగరేణి కాలరీసులో పెట్టుటకు ప్రభుత్వం ... కొన్నటు తెలియుచున్నదనియూ ... యీ సభయొక్క ఉద్దేశ్య మనియూ తెలియపరచిరి.

స్థానిక వకీలు ప్రముఖులలో ... అతాఉల్లా హుస్సేనీగారు ... రేణిలో పెట్టుటయందుగల ... మనబాధ్యతను ... తెలియపరచి ఖమ్మంలో ... ప్రయత్నించాలి అని ప్రబో ధించిరి.

ఇదే విషయం పై ... నరసింహ శాస్త్రిగారు కూడా ...

...

శ్రీయుత కొమరగిరి నారాయణరావుగారు తమ ఉపన్యాసమున ... ఖమ్మంమెట్టు గిరిగొసకాపురి ... పెట్టుట నిర్ణయించటానికి ... ఖమ్మంలోకార్యాలయం పెట్టు ...

దగఖాస్తుపెట్టాలి తీర్మానించి ... శ్రీయుతులు ... సింగరేణి ... ఖమ్మం ... జిల్లా ...

... సింగరేణి ... ఖమ్మం ... ఖమ్మంమెట్టు ...

మీరు తెలుసుకొని ఒక రాయబారవర్గమును ఏర్పాటు చేసుకొందురు. మరియూ హైద్రాబాదు నగరులో వెళ్లి యీజిల్లా సమస్యా పరిష్కారానికై కృషిచేస్తున్నారు.

చందా దారులకు గమనిక

మీకు మా కార్యాలయమునుండి ... జవాబు ... కార్డుల వ్రాయండి.

మీకిపూరాయితుందూరముకావలెన్న.

మీ చందా నంబరుతో సహా వ్రాయండి.

ఇట్లు

గోల్కొండ కార్యాలయము-

ధైర్యసాహసములుగల

సిబ్బంది

గోల్కొండపత్రి ౪ అబాక్

గోల్కొండపల్లెనుండి ... కమిటీ ఖమ్మం ... వ్రాయు ... గ్రామములలో ... ౩౦ ... ప్రఖ్యాతి గాంచిన ... మధిర ... గ్రామములో ... నంది ... ప్రభుత్వము వారు తగినచర్య తీసుకోగలందు లకు ప్రార్థించుచున్నాము.

విస్సూరు పౌరుడు

దేశాంతరములందును,

భారతరంగములందును గల సైనికుల

క్రిస్మస్ సంవత్సరాది

బహుమానములు

... స్నేహితులకు బంధువులకు బహుమానములను, క్రిస్మస్ కార్డులను పంపించుటకు ... ప్రజలు కోరబడుచున్నారు. సైనికులకొరకై ఏర్పడిన క్రిస్మస్ కొత్తసంవత్సరబహుమాన నిధికై ఈడబ్బును ఉపయోగించవలసినదిగా కోరబడుచున్నది.

చందాలు ... చిరునామాకు పంపి రసీదు పొందవలెను:-

ఆనరరీ ట్రెజరర్ "... క్రిస్మస్ అండ్ న్యూఇయర్ గిఫ్ట్స్‌ఫండ్" ఫైనాన్సు ఆఫీసు బైట నున్న టెంపోరరీ ఆఫీసు సైఫాబాదురోడ్డు హైదరాబాదు దక్కన్

... (బి;జి. ...) పదిరూపాయల చందాకును ... ప్రతి ... ఒక కార్డు పై ఆతుకుతుకు. దీనిపై ... సైనికుల కొరకు చందాయిచ్చువారి శుభాశయములను ... ఎట్టివాగితమైనను ధరవా ... ప్రత్యేకముగ ... పెద్ద ధరములయందు ... ప్రదేశములలోను ...

... చందాయివ్వ గోరువారు ... పదిరూపాయలు పూర్తి చేసుకొనవలెను

ఆఫీసులు ... అసుపత్రి ... సంస్థలు ... చందాలు పంపిన ... సూచించబడుచున్నది

(ప్రతి ... చందాతో ... వివిధ ... బహుమతి పెట్టెలలో ... హైదరాబాదు ... ఒక ప్రత్యేక కమిటీచే ప్యాకింగు చేయబడి పంప బడును ... పత్రికల లో ప్రకటించబడును)

... సైనికులకు ... బహుమతుల పెట్టు పంపవలెనని ఆశపడుచున్నది.

గోలకొండపత్రిక

Golkonda Patrika

Vol. 19 — No 38 | Published on every Monday and Thursday. Hyderabad-Dn. | 18—9—1944

The only Popular Paper that reaches the masses in the Dominions

BEST MEDIUM — FOR — ADVERTISEMENT

మాముఖాలనుకాదు మాహృదయాలను అపగతంచేసికోండి

గత మంగళవారం నాడు ప్రొద్దున ౧౧గంటల నుండి మధ్యాహ్నం ౧గంటవరకు గాంధిజిన్నా సమావేశం జరిగింది. తర్వాత సాయంత్రం ౫-౩౦ లకు మొదలై ౭కి ముగిసింది.

౧గంటకు సంప్రతింపులు ముగింపి బైటికివస్తూ మహాత్ముడు పత్రికారచయితలను సంభోధిస్తూ "మామఖాలను బట్టిపీవోర కల్గయానికి ౼ మఖాల్లో నిరాశద్యోతక మాదుందని ప్రచారం చేయకండి సంభాషణ బయట మీరు మాహృదయాలను అవగతం చేసికోవటానికి ప్రయత్నం చండి. అందులో ద్యోతకమయ్యే ఆశాకిరణాలను గ్రహించండి" అనిపలికిరి.

జిన్నాగారివైపుచూస్తూ "నేనన్నది నిజంకాదూ? నేటిపత్రికల్లో వీరు చాలా చాలా వ్రాసినారు. పోకిరితనానికి తల పెట్టినవారు ఏమీచేయలేరు? అని మహాత్ముడు పలికెను.

ఈమాటలకుజిన్నాగారు సహజంగా, "ఎండ్రూడు చీకాకు" అని ఒక్క ముక్కలో జవాబుచెప్పినాడు. ఆతర్వాత మహాత్ముడు సంభాషణను ఇట్లుముగించి నాడు.

దయచేసి మా ఇద్దరికీ పూర్తిగా వదలిపెట్టండి. మాముఖాల్లో మీరు మా హృదయాంతర్గతమైన భావాలను అవగతం చేసుకోండి. మీరు ప్రచురించబోయేదాన్ని మాఇద్దర్లో ఎవరికైనా చూపండి. లేదంటారా మీరుపూర్తిగా మౌనంవహించండి. హిందూదేశానికి గాని, మానవత్వానికిగాని ఏమైనాసేవ చేయదలచుకొంటే మీరు నేనుచెప్పినట్లు చేయండి.

సాయంత్రపు సమావేశానికి మహాత్ముడు జిన్నాగారి బంగ్లాకు ౫-౨౭కే వచ్చెను కాని మీదటివలె జిన్నా బయటికివచ్చి మహాత్మునికి స్వాగతమియ్యలేదు అదేసమయంలో అతను ఓ పుస్తకాన్ని వెదకుచూండుండెను.

మీదటివలెమహాత్ముడు ఓ కవిలెకట్టను వెంట తెచ్చెను, జిన్నాగూడా,ఆకుపచ్చ మఖపుష్టిగల ఓపన్నని పుస్తకాన్ని తెచ్చినాడు. ఇద్దరు సమావేశంకాగానే సంప్రతింపులు ప్రారంభమయినవి. శాంతికుమార మొరార్జీ మరియు ప్యారేలాలు (మహాత్ముని కార్యదర్శి) గారలు సుమారు ౬-౩౦ గంటలకుమహాత్మునికొరకు సాయంకాలపు భోజనాన్ని తీసుకొని జిన్నాభవనానికి వచ్చినారు.

సంప్రతింపులు ముగిసినతర్వాత సాయంత్రం ౭-౫కి ఉభయులు బయటికి వచ్చిరి. పత్రికా రచయితలను సంబోధిస్తూ జిన్నాగారిట్లు పలికిరి.

"మహాశయులారా! నాకు రేపు చాలాపనివున్నది. అందుకని రేపుపొద్దున మేము కలుసుకోము. సాయంత్రం ౫-౩౦ కలుసుకోగలము కాని మీరంత సేపు......"

ఇంతలో మహాత్ముడు మెట్లుదిగుతూవుండగా ఓపత్రికారచయిత 'రేపుమీ పుట్టినదినమే మోకదా?' అని ప్రశ్నించినాడు అందుకు మహాత్ముడునవ్వుతూ ప్రజలు అట్లా అంటారు' అని జవాబుచెప్పెను. వెంటనేమరోకపత్రికారచయిత "అయితే రేపుమాకు మిఠాయి తినిపించరామీరు" అని మహాత్మునితో ఛలోక్తిగా అడిగినారు.

"నేనా?"అని ప్రశ్నాత్మకంగా అడుగుతూ నోటినిండా నవ్వినాడు.

మీదటివలె మహాత్ముడు బిర్లాభవనమునకు నడుచుకుంటూనే వెళ్ళెను. అక్కడి నుండి ప్రార్థనాస్థలానికిగూడా నడుచుకుంటూనే వెళ్లెను.

కవిసార్వభౌమ సన్మానము

విజ్ఞప్తి

కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి గారు విద్యావృద్ధులును వయోవృద్ధులును వారు సంస్కృతాంధ్రములలో అప్రతిమాన మగుపాండిత్యము సంపాదించి దాదాపు ౧౫౦ గ్రంథరాజములు రచించుటయేగాక వేదవ్యాసకృత మహాభారతమును యథామూలముగా తెలిగించి శ్రీకృష్ణభారతమను పదునెనిమిది పర్వములుగల మహాగ్రంథమును ప్రకటించి ధన్యజీవులైనారు. ఇట్టి మహత్తరమగు కార్యమును వారొక్కరే నిర్వహింపగలిగియుండుటయే వారి శక్తి సామర్థ్యములను మహోన్నతముగ వెల్లడి చాటుచున్నది.

శాస్త్రిగారు గ్రంథరచనామాత్రమునే గాక ఇంక ననేకరీతుల భాషాదేవిని ఆరాధించియున్నారు. తెలుగులో దినపత్రికలు లేనికాలమున గౌతమి యను దినపత్రికను, రాజమహేంద్రవరమున స్థాపించి రెండుసంవత్సరములకాలము నడిపి సుతివాత్రులైరి. మరియు శారద, వందేమాతరము, వజ్రాయుధము అను మాసపత్రికలనెలకొల్పి పెక్కేండ్లు సాగించి, అనేక నిపుణ్యాసములు చేసి భాషాభిమానము గా నిరుపమానమగు భాషాసేవ చేసియున్నారు.

ఇంతియగాక శ్రీ శాస్త్రిగారు వేద, శాస్త్ర శ్రౌత నిపుణులు; అష్టావధాన, శతావధానము, విద్వత్సభలను మెప్పించిన మేధావులు. వీరు కవిరాజకవిసార్వభౌమ, ఆంధ్రవ్యాసఅభినవశ్రీనాథ వేదవిద్యావిశారదాది బిరుదములను ఆంధ్ర మహాజనులచే బడయుటయేగాక ఆంధ్రవిశ్వవిద్యాలయము వారిచే కళాప్రపూర్ణబిరుదమును ప్రభుత్వమువారిచేత మహామహోపాధ్యాయబిరుదమును పొంది మిక్కిలి గౌరవింపబడియున్నారు. మరియు ప్రజలు స్వర్ణాభిషేకము చేసి గండపెండేరమును తొడిగి శిలావిగ్రహమును ప్రతిష్ఠించి గజారోహణాద్యుత్సవములజేసి ఆంధ్రలోకము నేకరీతుల శ్రీ శాస్త్రిగారిని సన్మానించియున్నది.

ఇట్టిమహనీయులగు కవిసార్వభౌములకు రాగల ఆశ్వయుజబహుళ షష్ఠి శనివారము (౭-౧౦-౧౯౪౪) నాటికి ౭౨ వత్సరములు నిండి ౭౩వ సంవత్సరము ప్రారంభమగుచున్నది. నాటినుండి మహోత్సవము అతివైభవముతో జరిపి శ్రీశాస్త్రిగారికి గజముఖాదారోహణము చేయించి వారి జీవితమును సుఖమయముగాను నిర్బాధకముగాను చేయదలంచి ఒక సన్మానసంఘమును నేర్పాటుచేసియున్నాము. ఈ కార్యము పూర్తిగా నెరవేర్చుటకనేక కొన్నివేల రూపాయలు తప్పక కావలసియున్నవి. గనుక ఆంధ్రభాషాభిమానులందరు శ్రీశాస్త్రిగారియెడల అభిమానముగలవారై వారివారి పట్టణములలో సభలు జేసి కమిటీల నేర్పరచి ఆవశ్యకమగు ప్రచారమును చేసిగాని స్వయముగాగాని [illegible] ధనము నొసంగి ఈ క్రిందనుదహరింపబడిన కోశాధిపతిగారికే పంపించి వారియొక్క సహజౌదార్యమును వ్యక్తపరచవలసినదని [illegible] ప్రార్థించుచున్నాము.

ఇట్లువిన్నవించు

కవిసార్వభౌమ సన్మాన సభ్యులు

అధ్యక్షులు

శ్రీ సోమిరెడ్డి [illegible] ఎం. ఎల్. ఏ. మునిసిపల్ ఛైర్మన్

రాజమహేంద్రవరము

ఉపాధ్యక్షులు

శ్రీ చ. మూర్తి వెంకటరెడ్డి శెట్టిగారు బి. ఏ. ప్రొప్రయిటర్ ఆంధ్రాయిల్ మిల్ కంపెనీ బెజవాడ

రావుసాహెబ్ శ్రీ చుక్కా అప్పుస్వామి రెడ్డిగారు మాజీమ్యునిసిపల్ ఛైర్మన్ రాజమహేంద్రవరము

(ఇంకనున్నారు)

[illegible imprint line]